ప్రజాశక్తి
ఆదివారం 17 నవంబర్ 2024   8 పేజీలు
ప్రకాశం   బాపట్ల

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రశ్నించే వారిని హింసించే
ప్రభుత్వ చర్యలను ఖండించాలి

సాయిబాబా సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి-బాపట్ల

ప్రశ్నించే వారిని హింసించే ప్రభుత్వ చర్యలని ప్రజాస్వామికవాదులందరూ సమిష్టిగా ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య అన్నారు. శనివారం పట్టణంలో ఎన్జీవో హెూంలో జరిగిన ప్రజాస్వామ్య హక్కుల పోరాట యోధుడు, కామ్రేడ్ ప్రొఫెసర్ జిఎన్.సాయిబాబా సంస్కరణ సభలో గంగయ్య మాట్లాడారు. కామ్రేడ్ సాయిబాబాకు చిన్నతనంలోనే పోలియో సోకి, రెండు కాళ్లూ చచ్చుబడినా.. జీవితంలో స్వయంకృషితో, పట్టుదలతో ఎలా ఎదిగారో వివరించారు. వైకల్యాన్ని లెక్కచేయకుండా ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సిపిఐ నాయకులు సింగరకొండ మాట్లాడుతూ ఆదివాసీల కోసం పోరాటం చేస్తున్న సాయిబాబును జైల్లో ఉంచి అనేక రకాలుగా హింసకు గురిచేశారన్నారు. బి.యస్.పి. జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ మతం పేరుతో ప్రజల్ని భ్రమల్లో ముంచెత్తుతూ, ప్రజల సమస్యలు వారి హక్కులకై పోరాడుతున్న సాయిబాబా, వరవరరావు లాంటి వారిని ▶ 3లో

తెలుగు తమ్ముళ్ల
ఉపాధికి దారి.!

- జిల్లాలో రూ.76.66 కోట్లతో గ్రామాల్లో రహదారి పనులు
- నామినేషన్ పద్ధతిలో టిడిపి నేతలకు పనుల అప్పగింత
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

బాపట్లలో శనివారం సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలో రూ.76.66 కోట్లతో 670 పనులను గ్రామ పంచాయతీల్లో చేపట్టారు. గ్రామీణ ఉపాధి హామీ కింద రహదారులు, సైడు కాలువ పనుల నిర్మాణాలు ప్రారంభించారు. ఈ పనులన్నీ కూడా ఎలాంటి టెండర్లు లేకుండా నామినేషన్ పద్ధతిలో ఆయా గ్రామాల్లో పనులను గుత్తేదారులకు అప్పజెప్పారు. టెండర్ల ప్రక్రియ లేకపోవడంతో సదరు పనులన్నీ ఆయా గ్రామాల్లో ఉన్న అధికారపార్టీ నేతల కనుసన్నల్లో జరుగుతున్నాయి. నియోజకవర్గ ఎమ్మెల్యేల అండదండలతో పనులు చేపట్టిన వారు తగిన నాణ్యతా ప్రమాణాలు లేకుండా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.

జిల్లాలో అత్యధికంగా పర్చూరు నియోజకవర్గంలో రూ.24.96 కోట్లతో 198 పనులు చేపట్టారు. అద్దంకి నియోజకవర్గంలో రూ.19.10 కోట్లతో 191 పనులు, చీరాల నియోజకవర్గంలో రూ.4.10 కోట్లతో 79 పనులు, రేపల్లె నియోజకవర్గంలో రూ.9.80 కోట్లతో 71 పనులు, బాపట్ల నియోజకవర్గంలో రూ.7.58 కోట్లతో 67 పనులు, వేమూరు నియోజకవర్గంలో రూ.11.11 కోట్లతో 64 పనులు చేపట్టారు. రానున్న రెండు నెలల్లో ఈ పనులు పూర్తి చేయాలని నిర్ధేశించారు. గ్రామీణ ఉపాధి హామీ కింద సదరు పనులు చేపడుతున్నప్పటికీ ఎక్కడా కూడా ఉపాధి హామీ కూలీలకు పనికల్పించే దిశగా పనుల రూపకల్పన జరిగిన పరిస్థితి లేదు. నామమాత్రంగా కూడా జాబ్ కార్డులు పొందిన గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఈ పనుల్లో ఉపాధి ▶ 3లో

కౌబాయ్ టోపీతో కలెక్టర్ జె.వెంకటమురళి

ఆహ్లాదకరంగా తీరం

- విస్తృతంగా మొక్కలు నాటాలి
- కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-చీరాల, బాపట్ల జిల్లా

జిల్లాలో ఉన్న సముద్ర తీరం వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం కోసం విస్తృతంగా మొక్కలు నాటాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా బాపట్ల సూర్యలంక బీచ్, చీరాల వాడరేవు బీచ్‌లను కలెక్టర్ శనివారం పరిశీలించారు. కార్తీక మాసంలో పర్యాటకులు విస్తతంగా బీచ్‌కి వస్తున్నందున వసతులను పరిశీలించారు. పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నందున బీచ్ వద్ద గజ ఈతగాళ్లను ఉంచామన్నారు. స్నానాలకు ఏర్పాట్లు, స్నానాలు ఆచరించిన తర్వాత దుస్తులు మార్చుకోవడానికి ▶ 3లో

మాట్లాడుతున్న ఒఎస్‌డి సాంబశివరావు

నాణ్యమైన విద్యుత్ అందించాలి

విద్యుత్ శాఖ మంత్రి ఒఎస్‌డి సాంబశివరావు

▶ 8లో

క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న ఎస్పీ దామోదర్

గెలుపోటములు ముఖ్యం కాదు

ఎస్పీ దామోదర్

▶ 7లో

అనుమతి ఉన్న మేరకే పొగాకు సాగు చేయాలి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండలంలోని బడుగులేరు, పునుగోడు గ్రామాలలో క్రాప్ డైవర్సిఫికేషన్ ప్రోగ్రాం క్రింద పొగాకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగుపై పొగాకు సాగు రైతులకు మండల వ్యవసాయ అధికారిని పి జోష్ణదేవి అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే ఎఫ్‌సివి పొగాకు ఉత్పత్తి, ఎగుమతిలో రెండో స్థానంలో ఉందని, ప్రపంచ దేశాలలో ఎఫ్‌సివి పొగాకు ఉత్పత్తి పెరుగుతున్న కారణంగా గత మూడు సంవత్సరాలలో ఉన్నంత డిమాండ్, ధరలు ఉంటాయని ఊహించలేమన్నారు. రైతులు తమకు కేటాయించిన పరిమాణాన్ని మాత్రమే ఉత్పత్తి చేసి, భూమి ఉత్పత్తి సామర్థ్యాన్ని బట్టి విస్తీర్ణాన్ని తగ్గించుకొని సాగు చేయాలని తెలిపారు. పొగాకుతో పాటు వివిధ రకాల ప్రత్యామ్నాయ పంటలైన కంది, మిరప, అలసంద, బొబ్బర సాగు చేయడం ద్వారా మార్కెట్లో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాజేష్, భరత్, రైతులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 232/2024

యగటీల రంగస్వామి ..వాది

వర్సస్

షేక్ అన్సర్ ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

షేక్ అన్సర్ తండ్రి వలి,
ముస్లిం, వయస్సు 44 సం.లు, వ్యాపారం,
హౌస్ నెం: 5-11-51/1, దోబీ స్ట్రీట్,
గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 05-12-2024న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-11-2024 ఇట్లు

శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9393442442

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 339/2020

జలపాటి విజయభాస్కర్ వగైరాలు ..పిటిషనర్లు / వాదులు

వర్సస్

అంగం వెంకటరమణ వగైరాలు .. రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To

3వ ప్రతివాది చిరునామా

అంగం కొండ స్వామి తండ్రి పెద్ద వెంకటేశ్వర్లు,
గణేష్ నగర్, మాయ బజార్, గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాదులు మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 27-11-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీరు ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-11-2024 ఇట్లు

శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
వాదుల పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No : 29/2024
in
O.S.No : 404/2022

నన్నెబోయిన శ్రీనివాసులు..డి.హెచ్.ఆర్ / పిటిషనర్

వర్సస్

చింతా బాబురావు ..జె.డి.ఆర్ / రెస్పాండెంట్

టు,

జె.డి.ఆర్ / రెస్పాండెంట్ చిరునామా

బుద్దుల బాబు తండ్రి లేట్ బాలయ్య,
వయస్సు 38 సంవత్సరాలు, మాదిగ కులం,
ఉద్యోగి, లింగాపురం గ్రామం, కంభం మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో డి.హెచ్.ఆర్ / పిటిషనర్ మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 06-12-2024న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-11-2024 ఇట్లు

శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
డి.హెచ్.ఆర్ / పిటిషనర్ పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం : 9393442442

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 774/2020
IN
O.S.No : 339/2020

జలపాటి విజయభాస్కర్ వగైరాలు ..పిటిషనర్లు / వాదులు

వర్సస్

అంగం వెంకటరమణ వగైరాలు ..రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To

3వ రెస్పాండెంటు/ ప్రతివాది చిరునామా

అంగం కొండ స్వామి తండ్రి పెద్ద వెంకటేశ్వర్లు,
గణేష్ నగర్, మాయ బజార్, గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్లు / వాదులు మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 27-11-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీరు ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-11-2024 ఇట్లు

శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
పిటిషనర్లు / వాదుల పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 367/2020

గజ్జల వెంకట కొండయ్య .. వాది

వర్సస్

గజ్జల కాశయ్య వగైరాలు .. ప్రతివాదులు

To

2,3 ప్రతివాదుల చిరునామా

D2)గజ్జల వెంకట నరసమ్మ భర్త వెంకటేశ్వర్లు,
హిందూ, గృహిణి, వయస్సు 30సంవత్సరాలు,
నివాసం, దర్గా గ్రామం, కంభం మండలం,
ప్రకాశం జిల్లా.
D3)గజ్జల కావ్య తండ్రి వెంకటేశ్వర్లు,
హిందూ, వయస్సు 3సంవత్సరాలు,
మైనర్, గార్డియన్ తల్లి గజ్జల వెంకట నరసమ్మ
భర్త వెంకటేశ్వర్లు,నివాసం, దర్గా గ్రామం,
కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనరు / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 21-11-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీరు ఆక్షేపణలుంటే తెలుపు కునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-11-2024 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 503/2022

చింతా సుబ్బమ్మ వగైరాలు ..వాదులు

వర్సస్

బిల్లా లక్ష్మీదేవి వగైరాలు ..ప్రతివాదులు

To

3 నుండి 6 ప్రతివాదుల చిరునామా

D3)తలారి లక్ష్మి దేవి భర్త రంగస్వామి,
హిందూ, గృహిణి, వయస్సు 40 సంవత్సరాలు,
నివాసం : వైశ్య కాలనీ, కొంగలవీడు రోడ్డు,
గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.
D4)చింతా రామలక్షమ్మ భర్త లేట్ చిన్న పిచ్చయ్య,
హిందూ, గృహిణి, వయస్సు 58 సంవత్సరాలు,
నివాసం: హసనాపురం గ్రామం, కొమరోలు
మండలం,ప్రకాశం జిల్లా.
D5)చింతా శ్రీనివాసులు తండ్రి లేట్ చిన్న పిచ్చయ్య,
హిందూ, వ్యవసాయం, వయస్సు 47 సంవత్సరాలు,
నివాసం: గణేష్ నగర్, గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
D6)చింతా మోహన్ తండ్రి లేట్ చిన్న పిచ్చయ్య,
హిందూ, వ్యవసాయం, వయస్సు 44 సంవత్సరాలు,
నివాసం: హసనాపురం గ్రామం, కొమరోలు
మండలం,ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాదులు మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 22-11-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-11-2024 ఇట్లు

శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
వాదుల పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 802/2020
IN
O.S.No : 367/2020

గజ్జల వెంకట కొండయ్య ..పిటిషనరు / వాది

వర్సస్

గజ్జల కాశయ్య వగైరాలు ..రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To

2, 3 రెస్పాండెంట్లు / ప్రతివాదుల చిరునామా

R2)గజ్జల వెంకట నరసమ్మ భర్త వెంకటేశ్వర్లు,
హిందూ, గృహిణి, వయస్సు 30సంవత్సరాలు,
నివాసం, దర్గా గ్రామం, కంభం మండలం,
ప్రకాశం జిల్లా.
R3)గజ్జల కావ్య తండ్రి వెంకటేశ్వర్లు,
హిందూ, వయస్సు 3సంవత్సరాలు,
మైనర్, గార్డియన్ తల్లి గజ్జల వెంకట నరసమ్మ
భర్త వెంకటేశ్వర్లు,నివాసం, దర్గా గ్రామం,
కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనరు / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 21-11-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీరు ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-11-2024 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
పిటిషనరు / వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 959/2022
IN
O.S.No : 503/2022

చింతా సుబ్బమ్మ వగైరాలు ..పిటిషనర్లు / వాదులు

వర్సస్

బిల్లా లక్ష్మీదేవి వగైరాలు ..రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To

3 నుండి 6 రెస్పాండెంట్లు / ప్రతివాదుల చిరునామా

R3)తలారి లక్ష్మి దేవి భర్త రంగస్వామి,
హిందూ, గృహిణి, వయస్సు 40 సంవత్సరాలు,
నివాసం : వైశ్య కాలనీ, కొంగలవీడు రోడ్డు,
గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.
R4)చింతా రామలక్షమ్మ భర్త లేట్ చిన్న పిచ్చయ్య,
హిందూ, గృహిణి, వయస్సు 58 సంవత్సరాలు,
నివాసం: హసనాపురం గ్రామం, కొమరోలు
మండలం,ప్రకాశం జిల్లా.
R5)చింతా శ్రీనివాసులు తండ్రి లేట్ చిన్న
పిచ్చయ్య,హిందూ, వ్యవసాయం,
వయస్సు 47 సంవత్సరాలు,
నివాసం: గణేష్ నగర్, గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
R6)చింతా మోహన్ తండ్రి లేట్ చిన్న పిచ్చయ్య,
హిందూ, వ్యవసాయం, వయస్సు 44 సంవత్సరాలు,
నివాసం: హసనాపురం గ్రామం, కొమరోలు
మండలం,ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్లు / వాదులు మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 22-11-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీరు ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-11-2024 ఇట్లు

శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
పిటిషనర్లు / వాదుల పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 237/2023

గడ్డం నడిపి అలియాస్ చిన్న అంకి రెడ్డి వగైరాలు ..వాదులు

వర్సస్

గడ్డం తులసమ్మ వగైరాలు .. ప్రతివాదులు

To

7,8,10 ప్రతివాదుల చిరునామా

D7) కలగొట్ల ఖాసీం బీ భర్త సిద్దయ్య,
దూదేకుల, గృహిణి, వయస్సు 33 సంవత్సరాలు,
నివాసం: 9-99,పోసుపల్లి గ్రామం,
కోమరోలు మండలం, ప్రకాశం జిల్లా.
D8) కలగొట్ల సిద్దయ్య తండ్రి సిద్దయ్య,
దూదేకుల, ఆర్మీ, వయస్సు 39 సంవత్సరాలు,
నివాసం: 9-99, పోసుపల్లి గ్రామం,
కోమరోలు మండలం, ప్రకాశం జిల్లా.
D10) నాగం వెంకటేశ్వర్లు తండ్రి నాగ మునులయ్య,
హిందూ, ఆర్మీ, వయస్సు 39 సంవత్సరాలు,
నివాసం: సాయి సిద్ధార్థ స్కూల్ దగ్గర,
గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో వాదులు మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 27-11-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీరు ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-11-2024 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
వాదుల పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 576/2023,
I.A.No : 577/2023,
I.A.No :578/2023
IN
O.S.No : 237/2023

గడ్డం నడిపి అలియాస్ చిన్న అంకి రెడ్డి వగైరాలు ..పిటిషనర్లు / వాదులు

వర్సస్

గడ్డం తులసమ్మ వగైరాలు ..రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To

7,8,10 రెస్పాండెంట్లు / ప్రతివాదుల చిరునామా

R7)కలగొట్ల ఖాసీం బీ భర్త సిద్దయ్య,
దూదేకుల, గృహిణి, వయస్సు 33 సంవత్సరాలు,
నివాసం: 9-99,పోసుపల్లి గ్రామం,
కోమరోలు మండలం, ప్రకాశం జిల్లా.
R8)కలగొట్ల సిద్దయ్య తండ్రి సిద్దయ్య,
దూదేకుల, ఆర్మీ, వయస్సు 39 సంవత్సరాలు,
నివాసం: 9-99, పోసుపల్లి గ్రామం,
కోమరోలు మండలం, ప్రకాశం జిల్లా.
R10)నాగం వెంకటేశ్వర్లు తండ్రి నాగ మునులయ్య,
హిందూ, ఆర్మీ, వయస్సు 39 సంవత్సరాలు,
నివాసం: సాయి సిద్ధార్థ స్కూల్ దగ్గర,
గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్లు / వాదులు మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 27-11-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీరు ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-11-2024 ఇట్లు

శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
పిటిషనర్లు / వాదుల పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

తెలుగు తమ్ముళ్ల ఉపాధికి 'దారి'.!

(మొదటిపేజీ తరువాయి)

లేకుండా పోయింది. గ్రామీణ ప్రాంతాల్లో ని వాసం ఉంటున్న ఉపాధి హామీ కూలీలకు ఏడా దిలో కనీసం 100 రోజులు వేతన ఉపాధి కల్పించటం, వారి జీవనోపాధులు మెరుగుపర చటం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ముఖ్య ఉద్దేశం. ఈ చట్టం ద్వారా ఉపాధి వేతనదారులకు కల్పించిన హక్కులను అమలు చేయాల్సి ఉంది.

ఇలాంటి నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ నిధులతో గ్రామ పంచా యతీల్లో పల్లె పండుగ పంచాయతీ వారోత్స వాలు నిర్వహించింది. గ్రామాల్లో ఉపాధి హామీ కింద పనులను గుర్తించారు. ఈ నిధులతో గ్రా మాల్లో పండ్ల తోటలు, గోకులాల వంటి నిర్మా ణాలతో పాటు నీటి ఎద్దడి గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో చెక్ డ్యాంలు, నీటి కుంటలు నిర్మించి భవిష్యత్తులో నీటిఎద్దడి లేకుండా చేయడం, ఇంకుడు గుంతల ఏర్పాటు, గ్రా మాల్లో అవసరమైన చోట్ల సిమెంట్‌రోడ్లు, డ్రెన్లు, బీటీ రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. కానీ ఉపాధి హామీలో భాగంగా చేపట్టే పనుల్లో ఎక్క డ కూడా ఉపాధి కూలీలకు పనుల కల్పించే దిశగా పథకం అమలులో లేదు. అన్ని చోట్ల నామినేషన్ పద్ధతిలో అధికార పార్టీ నేతలు పనులు చేపట్టగా నామమాత్రంగా కూడా గ్రామాల్లో ఉన్న ఉపాధి కూలీలకు పనులు లభించడం లేదు. జిల్లాలో ఉపాధి హామీ నిధులతో జరుగుతున్న పనుల తీరు చూస్తుంటే అవన్నీ అధికార పార్టీ నేతల ఆర్థిక ఉపాధి మార్గంగా మిగిలిందన్న భావన వస్తోంది.

ఆహ్లాదకరంగా తీరం

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాట్లపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీచ్ వద్ద అనువైన మొక్కలు నాటాలని అధికారులను ఆదేశిం చారు. ఉపాధి హామీ ద్వారా మొక్కలు నాటి, పర్యాటకులకు మరింత ఆహ్లాదాన్ని పెంచేలా తీర్చిదిద్దాలన్నారు. బీచ్ అభివృద్ధికి అన్ని చర్యలూ తీసుకోవాలని సూచించారు. బాపట్ల పరిధిలోని సూర్యలంక, వాడరేవు, రామా పురం, పాండురంగాపురం బీచ్‌లను పర్యాట కులను ఆకట్టుకునేలా చేయాలన్నారు. డ్వామా, అటవీ శాఖ అధికారులు సంయుక్తం గా పైలెట్ ప్రాజెక్టు కింద 20 వేల మొక్కలు నాటాలన్నారు. బీచ్ వద్ద కనీసం 10 ఎకరా లలో మొక్కలు నాటడానికి చర్యలు తీసుకోవా లన్నారు. బీచ్‌లో భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సముద్ర మత్స్యసంపద విక్ర యాలను ఆయన పరిశీలించారు. వసతి సౌక ర్యాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో డ్వామా పిడి విజయలక్ష్మి, అటవీశాఖ అధికారి భీమయ్య, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, తహసిల్దార్లు గోపికృష్ణ, సలిమా ఉన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని వెలుగు ఆఫీస్‌లో మండల న్యాయ సేవాధికార సంస్థ కందు కూరు కోర్టు ఆధ్వర్యంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పెరుగు శ్రీనివాస ప్రసాద్ చట్టాలపై అవగా హన కలిగి ఉండాలన్నారు. మండల రెవెన్యూ అధికారి పసుపులేటి మురళి, ఎంపీడీవో రామాంజనేయులు, బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు పి.పణి కుమారి, కె.సులోచనలు మాట్లాడారు. సభ అనంతరం పర్యావరణ పరిరక్షణకై కందుకూరు కోర్టు వారు సభకు హాజరైన వారికి జ్యూట్ బ్యాగులు, భోజనం సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఏపీవో బి.గోపినాథ్, హైకోర్టు జూనియర్ న్యాయవాది పంతగాని వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు మూడవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

OS No : 58/2024

భట్రాజు పవన్ కుమార్ Rep by its G.P.A holdar cum father భట్రాజు శ్రీనివాస కుమార్ .... వాది

వర్సెస్

నంది చంద్రమౌళి వగైరా ..... ప్రతివాదులు

To

D1) నంది చంద్రమౌళి, S/o రాజారావు, R/o డోర్ నెంబర్ 8-142, నల్లూరి వారివీధి, మంగమూరు రోడ్డు, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

D5) నంది హిందూ శ్రావణి D/o లేటు చంద్రశేఖర్ R/o నల్లూరి వారి వీధి, మంగమూరు రోడ్డు, ఒంగోలుటౌన్ ,ప్రకాశం జిల్లా.

D6) నంది గంగాభవాని D/o లేటు చంద్రశేఖర్ R/o డోర్ నెంబర్ 8-142 నల్లూరి వారి వీధి, మంగమూరు రోడ్డు, ఒంగోలు టౌను, ప్రకాశం జిల్లా.

D8) గొల్లా పద్మావతి W/o లేటు రాజగోపాలరావు, R/o పొదిలి టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావా OS No: 58/2024 లో 1,5,6, మరియు 8 ప్రతివాదులైన మీకు ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తం తేది 02-12-2024 న వాయిదా కలదు.కనుక ఆరోజు అనగా తేది 02-12-2024న ఉదయం గం 10.30 నిమిషాలకి మీరు స్వయంగా గాని లేదా లాయరు గారి ద్వారా గాని హాజరై పై నెంబర్ దావాలో మీ ఆక్షేపణలు తెలియ జేసుకొనవలెను లేనియెడల పై నెంబరు దావాను మీ పరోక్షమున తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పెండ్యాల శివహరి
షేక్ హిదయతుల్లా
అడ్వకేట్స్, ఒంగోలు

IN THE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE: M.M.DISTRICT AT :: MEDCHAL
O.S.No. 5 OF 2024

Between:
Smt. Madhuri Dilip Shahu,
Rep. by her GPA Holder Sri. Subham Sahoo ...Plaintiff
And
Vijay Kumar & others ...Defendants

To,
136. Avula Thirupathi Reddy, S/o. A. Rami Reddy, R/o. 9-265, 2nd Lane, Podill, Prakasam District, A.P
Defendant 136.

Please take Notice that my Client Smt. Madhuri Dilip Shahu, W/o. Late. Papalal Sahu @ Devi Singh, Rep. by her GPA Holder Sri. Subham Sahoo has filed the above suit against Vijay Kumar & 175 other Defendants including all of you on file of the Hon'ble II Additional District Judge, M.M.District, at Medchal vide O.S.No. 5/2024 seeking Partition and separate possession of her half share in respect of the Suit Schedule Property i.e, land admeasuring Ac. 5-35 Guntas or 28,435 Sq. yards in Survey Nos. 206, 207, 208, situated at Mallampet village, the then Quthbulapur Mandal, R.R.District, now comes under Dundigal Municipality, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District which is bounded by North: Dry lands in Survey No. 211, 212, 205, 200, South: Neighbors land, East: Dry lands in Survey No. 198 and East: Dry lands in Survey No.209 along with an Interim Application vide I.A.No.106/2024 filed under Order 39 Rule 1 & 2 R/w Section 151 of CPC seeking grant of Ad-Interim Injunction restraining the Defendants from selling or transferring the Suit Schedule Property to third parties pending disposal of the above suit and the same is posted to 26-11-2024 for your appearance. Inspite of this notice if all of you fail to attend before the above-mentioned court on 26-11-2024 at 10.30 A.M, all of you will be set ex-party and the Hon'ble Court will be pleased to pass appropriate orders as per the material available on record.

//BY ORDER OF THE COURT//
D. RAJA AMARESH
Advocate
 # Mulgi No. 14, Maheshwari Chambers, Somajiguda, Hyderabad Cell: 9346921735

ప్రభుత్వ చర్యలను ఖండించాలి

(మొదటిపేజీ తరువాయి)

తప్పుడు కేసులతో హింసించడం ఘోరమ న్నారు. దీనికి ప్రజా ప్రతిఘటనే పరిష్కారమ న్నారు. ప్రొఫెసర్ కారుమంచి విజయకుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం హెలికాప్టర్లతో, డ్రోన్లతో మధ్యభారతంలో ఆదివాసీ గ్రామాలపై బాంబులు వేస్తూ, వేలాది మంది పోలీసులు, పారామిలిటరీని వారిపై దాడులకు పంపిస్తోం న్నారు. మరో పక్క జన్ మన్, జన జుగా వంటి పథకాలతో ఆదివాసీలకు మేలు చేస్తున్నట్లుగా ఆర్భాటపు ప్రకటనలు చేస్తోందన్నారు. సభకు నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్ అధ్యక్షత వహించారు. సభలో ప్రముఖ న్యాయవాది జడ్ భాషా, పౌర హక్కుల సంఘం నాయకులు సిహెచ్.చంద్రశేఖర్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు మేకల కల్పన, దేవతోటి వీరాస్వామి, సజ్జా వేంకటేశ్వర్లు, కోట వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ శ్రీయుత స్పెషల్ మొబైల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, ఒంగోలు

CC No : 78/17

Between
పావులూరి వెంకట్రావు .....పిటిషనర్/కంప్లయినెంట్
వర్సెస్
గోన సుదర్శనం S/o ఏసు, ఐక్యరయ్య హాస్పిటల్ వద్ద ఒంగోలు ......రెస్పాండెంట్ /ముద్దాయి

పై నెంబర్ కేసు నందు కోర్టు వారు రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 25-11-2024వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజున మీరు స్వయంగా గాని మీ లాయర్ గారి ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు ఉన్నాయెడల తెలియ జేసినవలెను లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించ బడునని తెలియజేయుచున్నాము

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
P.V. రాఘవరావు
B. బాలాజీ సింగ్
న్యాయవాదులు, ఒంగోలు

జనరల్ నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

GWOP No.22/2024

బిట్విన్
యకసిరి సతీష్ బాబు .....పిటిషనర్
మరియు
ఇండ్ల వెంకటరమణ ......రెస్పాండెంట్

పై నెంబర్ GWOP లో పిటిషర్ మరియు రెస్పాండెంట్ మైనర్ కుమారుడు యకసిరి వెంకట శివసాయి పర్యేష్ కు తల్లిదండ్రులైవున్నారు, పిటిషనర్ యొక్క చెల్లెలైన బూదూరి పద్మ, ఒంగోలు కార్పొరేషన్ అన్నవరప్పాడు గ్రామ సర్వే నెం. 78/4, సబ్ డివిజన్ సర్వే నెం.78/4A విస్తీర్ణం య.0-66సెంట్లులో ప్లాట్స్ 4, 5లను మైనర్ వార్డుకు సెటిల్ మెంట్ దస్తావేజు డాక్యుమెంట్ నెం.3622/17 ద్వారా తేది:31-07-2017న చెంద చేసియున్నది. పైన చెప్పబడిన కేసులో పిటిషనర్ మైనర్ కుమారుడికి గార్డియన్ ఫుంటూ మరియు ఈక్రింది షెడ్యూలు ఆస్తిని మైనర్ కుమారుడు విద్యా అభ్యున్నతికి, అమ్మటానికి కోర్టువారు అనుమతి కోరుతూ కేసును దాఖలు చేసినాడు. అట్టి అనుమతి పై ఎవరికైన అభ్యంతరము వున్నయెడల తేది :03-12-2024 ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో వారు స్వయముగా గాని లేదా వారి ఏజెంట్ ద్వారా హాజరై పైన తెలిపిన కోర్టు నందు అభ్యంతరములు తెలుపు కొనవలెను. లేనిచో కేసును తీర్మానించబడును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా – ఒంగోలు సబ్. రిజిస్ట్రి – ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా అన్నవర ప్పాడు గ్రామ సర్వే నెం.78/4 సబ్ డివిజన్ నెం. 78/4A విస్తీర్ణంలో య0-66సెంట్లులో ప్లాట్స్ 4, 5కు హద్దులు:

తూర్పు : యన్ యస్.పి కాలనీ –ఈ దిశ 65 అ. 9 అం.లు

దక్షిణం : ప్లాట్ నెం. 3 కొమ్మూరి మురళి కృష్ణ, కొమ్మూరి కృష్ణ చైతన్య, కొమ్మూరి సాయిలక్ష్మి – ఈ దిశ 51 అ. 3 అం.లు

పడమర : 18 అ.లు వెడల్పు రోడ్డు – ఈ దిశ 65 అ. 6 అం.లు

ఉత్తరం : ప్లాట్ నెం.6 బి.వి. నాగరాజు – ఈ దిశ 48 అ. 6 అం.లు

పై తెలిపిన హద్దుల్లో విస్తీర్ణం 3267.5చ.అ, లేక 45 గదుల 27 1/2 చ.అ.లు లేక 363 చ.గ.లు లేక 303.5 చ.మీ. స్థలము అనుభోగ హక్కులతో కలిపి

ఇట్లు
పెళ్ళూరు రామకృష్ణ
అడ్వకేట్, ఒంగోలు

ఒంగోలు మూడవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

IA No : 94/2024
IN
OS No : 58/2024

భట్రాజు పవన్ కుమార్ Rep by its GPA holder cum father by name భట్రాజు శ్రీనివాస కుమార్ .... పిటిషనర్

వర్సెస్

నంది చంద్రమౌళి వగైరా ..... రెస్పాండెంట్స్

To

R1) నంది చంద్రమౌళి, S/o రాజారావు, R/o డోర్ నెంబర్ 8-142, నల్లూరి వారి వీధి,మంగమూరు రోడ్డు, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

R5) నంది హిందూ శ్రావణి D/o లేటు చంద్రశేఖర్ R/o నల్లూరి వారి వీధి, మంగమూరు రోడ్డు, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

R6) నంది గంగాభవాని D/o లేటు చంద్రశేఖర్ R/o డోర్ నెంబర్ 8-142 నల్లూరి వారి వీధి, మంగమూరు రోడ్డు, ఒంగోలు టౌను, ప్రకాశం జిల్లా.

R8) గొల్లా పద్మావతి W/o లేటు రాజగోపాలరావు, R/o పొదిలి టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్ IA No : 94/2024 IN OS : 58/2024 లో 1,5,6, మరియు 8 రెస్పాండెంట్లు అయిన మీకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పైనెంబరు ఇంజక్షన్ పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తం తేది : 02-12-2024న వాయిదా కలదు. కనుక ఆరోజు అనగా తేది 02-12-2024న ఉదయం గం 10.30 నిమిషాలకి మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై పై నెంబరు పిటిషన్‌లో మీ ఆక్షేపణలు తెలియ జేసుకొనవలెను లేనియెడల పై నెంబరు పిటిషన్‌ను మీ పరోక్షమున తీర్మానించెదరు

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పెండ్యాల శివహరి
షేక్ హిదయతుల్లా
అడ్వకేట్స్, ఒంగోలు

కోర్టు వారి సమనులు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అద్దంకి.

O.S.No: 52/2014

Between:
అత్తులూరి రమేష్‌బాబు ... వాది
మరియు
నర్రా నాగేశ్వరరావు మరియు ఇతరులు..ప్రతివాదులు

4వ ప్రతివాది : కొత్తమాసు ఈశ్వర గుప్తా తండ్రి యజ్ఞనారాయణ, పోలీస్ స్టేషన్ ప్రక్క బజారు, **D.T.D.C** ప్రక్కన, అద్దంకి టౌన్, మండలం బాపట్ల జిల్లా.

ప్రతివాదులు అయిన మీపై వాది అయిన అత్తులూరి రమేష్‌బాబు అనువారు మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S.No: 52/2014 దావా వేయగా సదరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయ ములు దావా సమన్సు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్సు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున తేది19-12-2024 న ఉదయం గం:10.30 ని.లకు మీరు స్వయ ముగా గానీ, లేక మీ తరఫున న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది :19-12-2024

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి : ఇట్లు
16-11-2024 కొత్తమాసు సుబ్బారావు
వాది తరపు అడ్వకేట్, అద్దంకి

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, మార్టూరు గ్రామంలో గల గొట్టిపాటి హనుమంతరావు కాలనికి చెందిన షేక్ జాన్‌బి భర్త ఇస్మాయిల్‌కు సంబంధించిన భూమి తాలూకు దస్తావేజులు పోయినవి. దస్తావేజు నెం1274 /2023, సర్వే నెం 703-7లో య0-91సెంట్లుకు సంబంధించినవి. 11-11-2024 తేదిన సంబంధిత దస్తావేజుల బ్యాగ్‌తో హనుమంత రావు కాలని నుండి మార్టూరుకు ఆటో లో వస్తుండగా ఈ బ్యాగ్ పోయింది. ఎవరికైనా దొరికినచో దిగువ తెల్పిన అడ్రస్‌కు తెలియ జేయగలరు.

ఇట్లు
షేక్ జాన్‌బి భర్త ఇస్మాయిల్
గొట్టిపాటి హనుమంతరావు కాలనీ,
మార్టూరు (గ్రామం & మం), బాపట్ల జిల్లా
సెల్ : 9912677688

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 264/2018

మిదసల కోటమ్మ మరియు వగైరా .... వాదులు
వర్సెస్
మిదసల సుధాకరరావు మరియు వగైరాలు ...ప్రతివాదులు

To

D6) మిదసల సంపతి, తండ్రి లేట్ నాగేశ్వరరావు

D7) మిదసల నరేష్, తండ్రి లేట్ నాగేశ్వరరావు

D8) మిదసల సురేష్ , తండ్రి లేట్ నాగేశ్వరావు,

పై D6,D7,D8, ల అందరి నివాసము: అనంతవరం గ్రామం, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల కేసులో మీకు ఎన్ని పర్యాయములు కోర్టుద్వారా నోటీసులు పంపించిననూ ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు ఈ కేసు తిరిగి 20-11-2024 కి వాయిదా వేసినారు కావున తేది 20-11-2024 న మీరు ఉదయం గం 10.30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయవలసినది లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది

ఇట్లు
పైనీడి సుబ్బారావు
కర్నాటి వెంకటేశ్వరమ్మ
అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ నెంబర్స్ : 9618492955, 7396426680

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

ఎ.యస్.నం.8/2023

మధ్యలోజి
పొద సుబ్బారావు మరియు ఇతరులు ...అప్పిలెంట్లు
వర్సెస్
పేర్ల మోహనరావు మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు

To

R11) గోపిశెట్టి శ్రీనివాసరావు S/o కోటయ్య age 43 సం. బండ్లమిట్ట, ఒంగోలు.

పై నంబరు అప్పీలులో మీ హాజరు నిమిత్తం అనేక పర్యాయములు గౌరవనీయులైన పై కోర్టువారు, కోర్టు ద్వారాను మరియు రిజిస్టరు పోస్టు ద్వారాను నోటీసును పంపిననూ, మీకు జారీకానందున ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కోర్టువారు తేది 24-10-2024న మీకు నోటీసును ఆర్డరు చేసియున్నారు. కావున తేది 20-11-2024 న వాయిదా రోజున మీరు స్వయముగా గానీ, లేదా అడ్వొకేట్ ద్వారా గానీ ఉదయం గం. 10-30 ని.లకు గౌరవనీయులైన పై కోర్టువారి ఎదుట హాజరై పై నెంబరు అప్పీలు లో మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేని యెడల గౌరవనీయులైన పై కోర్టువారు మీ పరోక్షమున పై అప్పీలు ను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
సి.వి.రామకృష్ణారావు,
అడ్వొకేట్, ఒంగోలు,
ప్రకాశం జిల్లా.

18న కలెక్టరేట్ ఎదుట ఆశాల ధర్నా

ప్రజాశక్తి - రేపల్లె

వేతనాలు పెంచాలని, ఒప్పంద జిఓలు విడుదల చేయాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా మార్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న కలెక్టరేట్ల ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని ఆశావర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశావర్కర్ల సమస్యల పరిష్కారం కోరుతూ నవంబర్ 18న కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్నట్లు అర్బన్ ఆఫీసర్ ఎస్ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ఆశావర్కర్ల సమస్యల పరిష్కారం కోసం 2024 ఫిబ్రవరిలో మెడికల్ అండ్ హెల్త్ కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు, యూనియన్ నాయకులతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. 9నెలలు కావస్తున్న జిఓలు విడుదల కాకపోవడంతో ఆశావర్కర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఫిబ్రవరిలో ఆశా వర్కర్లతో ప్రభుత్వం చర్చలు జరిపి అంగీకారం కుదిరిన అంశాలపై వెంటనే జిఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 1 నుంచి కొత్త రికార్డ్స్ ప్రభుత్వం ఇవ్వాల్సి ఉండగా నేటికీ ఇవ్వలేదని పేర్కొన్నారు. ఆశాల చేతి నుంచి ఖర్చు చేయాల్సి వస్తుందని వెల్లడించారు. జిఓలు ఇవ్వని కారణంగా మరణించిన ఆశా కార్యకర్తలకు బీమా, మట్టి ఖర్చులు ఇవ్వటం లేదని పేర్కొన్నారు. వయోపరిమితి 62ఏళ్లకు పెంచేందుకు ప్రభుత్వం అంగీకరించిన అమలు కావడం లేదని తెలిపారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్ అమలు చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆశాల నియామకాన్ని ప్రభుత్వమే చేపట్టాలని కోరారు. ఒప్పంద జిఓలు విడుదల కాకపోవడంతో ఆశావర్కర్లు నానాటికి తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. జిఓల విడుదల కోసం నవంబర్ 18న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద జరుగుతున్న ధర్నాలో భాగంగా బాపట్ల కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్ల ఆందోళనకు తరలిరావాలని కోరారు. డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షురాలు టి బుజ్జి, ఎస్తేరురాణి, కమలాదేవి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పెండింగులో ఉన్న విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు బడ్జెట్‌లో కేటా యించాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు రూ.3,480కోట్లు విడుదల చేయాలని కోరారు. ఈపాటికే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలుమార్లు విన్నవించిన ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో కేటాయింపుల్లో పెండింగ్ బకాయిల గురించి ప్రస్తావించకపోవడం హేయమైన చర్యని అన్నారు. విద్యార్థులు ఫీజులు చెల్లించలేక పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతిస్తామని యాజమాన్యాలు విద్యార్థుల పై ఒత్తిడి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 84లక్షల మంది విద్యార్థులకు రూ.12,600 కోట్లు అవసరమై ఉండన్నారు. కానీ రూ.5,387.03 కోట్లే బడ్జెట్‌లో కేటాయించారని తెలిపారు. దీనితో తల్లికి వందనంపై ఉన్న అనుమానాలు పెరిగాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అమలుపై స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. జీఓ నెంబర్ 77ను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రద్దు చేస్తామని చెప్పి వాటి ఊసెత్తడంలేదన్నారు. ఎంతో ఆర్భాటంగా తీసుకొచ్చిన డిగ్రీ హానర్స్ విధానం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని తెలిపారు. విద్యార్థికి కోర్సు ఎంపిక చేసే హక్కును కాలరాసిందని అన్నారు. జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని వెంటనే పునఃప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టళ్లలో మెస్ చార్జీలు రోజుకి రూ.100కు పెంచి నెలకు రూ.3వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 10ఏళ్లగా యూనివర్శిటీల్లో అధ్యాపకులు లేక వర్సిటీలు వెల వెల బోతున్నాయని అన్నారు. 3,220 అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకూ వాటి ఊసేలేదని అన్నారు. ఈ అంశాలపైన ఇప్పటికే మండల, జిల్లా కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వం నుండి ఏలాంటి స్పందన లేదని తెలిపారు.

జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలా ఉండాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలా ఉండాలని కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టులందరికీ శనివారం శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌కు జర్నలిస్టులు చేరుకుని కలెక్టర్‌ను మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం జిల్లాలో సీనియర్ పాత్రికేయులకు శాలువాలు కప్పి పుష్ప మాల లతో కలెక్టర్ సత్కరించారు. జర్నలిస్టుల పిల్లలందరికీ పాఠశాలల్లో 50శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో జర్నలిస్టులంతా సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నుంచి అత్యంత వేగంగా ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని కితాబిచ్చారు. జర్నలిస్టులు వేజెండ్ల శ్రీనివాసరావు, బుర్రా ఆంజనే యులు, షేక్ సుభాని, బి సురేష్, పి వెంకట్, గోపి పాల్గొన్నారు.

జర్నలిస్టు సుభానిని సత్కరిస్తున్న కలెక్టర్ జె వెంకట మురళి

కోర్టు ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ

ప్రజాశక్తి - రేపల్లె

ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చే ప్రజల మన్ననలు పొందవచ్చని సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని మూడు కోర్టు ప్రాంగణాల్లో ప్రత్యేక పారిశు ధ్యం నిర్వహించారు. కోర్టు పరిసరాల్లోని పిచ్చి చెట్లను తొలగించి, ప్రాంగణం ఊడ్చి, చెత్తను మునిసిపల్ ట్రాక్టర్ ద్వారా తరలించారు. జడ్జి టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 'స్వచ్ఛ రేపల్లె'గా తీర్చిదిద్దటానికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కేసన వెంకట గోపాలరావు, శానిటరి ఇన్స్‌పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, సెక్రటరీ సురేంద్ర కుమార్, కోర్టు సూపరిండెంట్స్ పి సుజాత, కె కనకాంబరం, ఎన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌గా తాండవ కృష్ణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు


నియామక పత్రం ఇస్తున్న ఎంఎల్ఎ

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు భట్టిప్రోలు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఆదిన తాండవకృష్ణను నియమి స్తూ నీటి యాజమాన్య నిర్వాహణా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు తన క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు. గత వైసిపి పాలనలో తాండవ కృష్ణారావును ఫీల్డ్ అసిస్టెంట్ విధుల నుండి తొలగించారని పేర్కొన్నారు. టిడిపి అభిమానిగా ముద్ర వేసి తొలగించటంతో తిరిగి తెలుగుదేశం అధికారం చేపట్టడంతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో మరోసారి తాండవ కృష్ణను ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమిస్తూ మంజూరైన ఉత్తర్వు కాపీని ఆనందబాబు చేతుల మీదగా అందజేశారు. కార్యక్రమంలో తునుగుంట్ల సాయిబాబా పాల్గొన్నారు.

నేడు సిపిఎం ప్రాంతీయ మహాసభ

ప్రజాశక్తి - అద్దంకి

సిపిఎం అద్దంకి ప్రాంతీయ కమిటీ 12వ మహాసభ స్థానిక సుందరయ్య భవన్లోని సీతారాం ఏచూరి ప్రాంగణం (మీటింగ్ హాల్)లో ఆదివారం జరుగనున్నాయి. మహాసభ ప్రారంభ సూచికగా సిపిఎం జెండా ఆవిష్కరణ చేయను న్నారు. పార్టీ నిర్ణయించిన ఉద్యమాలు తదితర అంశాలు చర్చించి రాబోయే మూడేళ్లలో చేయబోయే ప్రధాన కర్తవ్యాలను రూపొందిస్తుందని తెలిపారు. నూతన కమిటీ ఎన్నికతోపాటు జిల్లా మహాసభలకు ప్రతినిధుల ఎంపిక జరుగనుంది. ఈ మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, మజుందర్ హాజరవు తారని తెలిపారు.

కార్మికులతో మాట్లాడుతున్న నెల్లూరు సిటిఎం షమీం

సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి - అద్దంకి

ఆర్టీసీ సమయపాలన మాసోత్సవాలు శనివారం నుండి డిసెంబర్ 15వ వరకు జరుగుతాయని ఆర్టీసీ డిపో మేనేజర్ బెల్లం రామ్మోహనరావు తెలిపారు. నెల్లూరు సిటిఎం షమీం అద్దంకి డిపోను శనివారం సందర్శించారు. గ్యారేజీ ఆవరణలో గేట్ మీటింగ్ జరిపారు. సమయపాలన పాటిస్తే ప్రయాణికులకు ఆర్టీసీపై నమ్మకం ఏర్పడుతుందని అన్నారు. ప్రోడక్ట్ వైస్‌గా అత్యధిక ఆదాయం తెచ్చిన సిబ్బందికి నగదు బహుమతి, ఎక్కువ ఆయిల్ మిగిల్చిన వారికి బహుమతులు అందించారు. హయ్యర్ బస్సులు, డ్రైవర్ల ట్రైనింగ్ ప్రోగ్రాములు, ట్రైనింగ్ కాలేజీ నందు ఏర్పాటు చేశారు. హైయర్ బస్సు డ్రైవర్లు రెండు రోజులు ట్రైనింగ్ ప్రోగ్రాంకు వెళ్లాలని డిపో మేనేజర్ తెలిపారు.

సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని స్వర్ణ సచివాలయాన్ని తహశీల్దారు అనిత శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఖాళీ కుర్చీలు కనిపించడం, సిబ్బంది సమయ పాలన పాటించకపో వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి సిబ్బంది కృషి చేయాలన్నారు.

సృజన సాహిత్య సమావేశం

ప్రజాశక్తి - అద్దంకి

బంగ్లా రోడ్డులోని గ్రంథాలయం దగ్గర గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సృజన కవి సమ్మేళనం జరుగుతుందని గ్రంథ పాలకుడు సుగుణరావు, సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకరదత్, కార్యదర్శి అనిల్ కుమార్ తెలిపారు. సృజన ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి సాహితీ ప్రియులు, విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

మాట్లాడుతున్న పంగులూరు ఎంపిడిఒ స్వరూపరాణి

సమన్వయంతో గ్రామాభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి - పంగులూరు

అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకారంతో పంచాయతీ, మండల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఎంపిడిఒ కె స్వరూపరాణి అన్నారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి ప్రణాళిక ప్రిపరేషన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో ఏ ఏ పనులు చేయాలి, ఏ పనులు చేస్తే ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు లేకుండా ఉంటారని అవగాహన చేసుకోవాలని చెప్పారు. ప్రజలందరి సహకారం, ఆలోచనలు తీసుకొని గ్రామంలో సర్పంచ్, ఎంపిటీసీలు, అధికారులు కలిసి అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మండల పరిషత్‌లో ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటీసీలు, మండల కో ఆప్షన్ మెంబర్, మండల స్థాయి అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధికి కావలసిన ప్రణాళిక రూపొందించాలని అన్నారు. గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాలు ఇందులో పొందుపర్చాలని చెప్పారు. ఈఓఆర్డి సుమంత్, మండల ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి రాయిని ప్రమీల, ఎఒ డి సుబ్బారెడ్డి, ఏపిఎం జ్యోతి ప్రసాద్, ఎపిఒ కె సంతోషం, పంచాయతీరాజ్ ఎఇ గడ్డం హనుమం తరావు, పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివ చెన్నయ్య, అంగన్వాడి సూపర్వైజర్లు జయప్రద, పద్మజ, ఇతర మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, విఎఎలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రేపల్లె ఎంపిడిఒ శోభారాణి

రేపల్లె : పంచాయతీల్లోని వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకొని సర్వంస్తు, ఎంపిటీసిలు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపిడిఒ ఎం శోభారాణి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ పిఎం జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాల నివాళులర్పించారు. ఎంపిడిఒ ఎం శోభారాణి, ఈఓపిఆర్డి వివిడివి ప్రసాద్, డి శ్రీనివాసరావు, ఎస్‌కె భాష ట్రైనర్లుగా వ్యవహరించారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రధాన సమస్యలు గుర్తించాలని తెలిపారు. మంజూరైన నిధులు సక్రమంగా వినియోగించు కోవాలని సూచించారు. వైస్ ఎంపిపి రావు నెహ్రూ లక్ష్మి ప్రభాకరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చెరుకుపల్లి ఎంపిడిఒ మహబూబ్ సుభాని

చెరుకుపల్లి : గ్రామాల అభివృద్ధిలో ప్రణాళిక తయారీ ముఖ్యమైనదని ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని అన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామ అభివృద్ధి, మండల అభివృద్ధి ప్రణాళిక శిక్షణ తరగతుల్లో భాగంగా 2వ రోజు వివిధ శాఖల సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని సిబ్బందికి గ్రామాల అభివృద్ధిపై వివిధ రకాల విషయాలపై అవగాహన కల్పించారు.

నిఘా విభాగం విధులు కీలకం

- ముందస్తు సమాచారాన్ని వేగవంతంగా సేకరించాలి.. - ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ శాఖలో నిఘా విభాగం విధులు కీలకమని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా నిఘా విభాగ పోలీసులతో ఎస్పీ సమీక్షా నిర్వహించారు. నిఘా విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ముందస్తుగా నిగూడ రహస్య సమాచారం సేకరించవలసిన విధానం, వ్యవహరించవలసిన తీరు తదితర విషయాల గురించి సమీక్షించి తగిన సూచనలు, మెళకువలు తెలియజేశారు. పోలీస్ శాఖ సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు, అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయడానికి ముందస్తు సమాచారం వేగవంతంగా సేకరించడం కీలకమని ఎస్పీ తెలిపారు. ఎవరైనా

మాట్లాడుతున్న ఎస్పీ తుషార్‌డూడి

విధులలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించినా, నిగూఢ రహస్య సమాచారం సేకరించడంలో అలసత్వం వహించిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సమావేశంలో ఎస్.బి సిఐ నారాయణ, జిల్లా ఎస్.బి అధికారులు పాల్గొన్నారు.

మా పొట్ట కొట్టొద్దు

చిరు వ్యాపారుల ఆవేదన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల పట్టణంలోని నటరాజ్ సెంటర్ నుంచి శ్రీశైలం రహదారిలో ప్రభుత్వ ఆసుపత్రి వైపు వివిధ రకాల చిరు వ్యాపారులు బంకులు, తోపుడు బండ్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే వాటిని తొలగించాలని నోటీసులు అందజేయడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు శనివారం వారంతా పంచాయతీ కార్యదర్శి ఎన్ శివ కోటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. తాము ఎన్నో ఏళ్ల నుంచి ఆ స్థలాల్లో జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికిప్పుడు స్థలాలను ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం భావ్యం కాదన్నారు. తమ పొట్టకొట్టొదని వాపోయారు. న్యాయం చేయాలని కోరారు. స్పందించిన పంచాయితీ కార్యదర్శి ఎన్ శివ కోటేశ్వరరావు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు.



హీరో, హీరోయిన్‌తో గోరంట్ల రవికుమార్

'శ్రీ హర్షిణి'లో సినీ తారల సందడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శ్రీ హర్షిణి కళాశాలలో 'దేవకీ నందన వాసుదేవ' మూవీ టీం సందడి చేసింది. మాజీ ఎంపీ గల్లా జయదేవ్ కుమారుడు, సూపర్‌స్టార్ మహేష్ బాబు మేనల్లుడు గల్లా అశోక్ మరియు ఎక్స్ మిస్ ఇండియా మానసా వారణాసి హీరో హీరోయిన్‌లుగా నటిస్తున్న దేవకి నందన వాసుదేవా సినిమా ప్రమోషన్‌లలో భాగంగా మూవీ టీం ఒంగోలులోని శ్రీ హర్షిణి కళాశాలలో సందడి చేసింది. శ్రీ హర్షిణి కళాశాలల చైర్మన్ గోరంట్ల రవికుమార్ పూర్వ విద్యార్థులలో ఒకరు బాలకష్ణ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తుండగా మరో విద్యార్థి ఈశ్వర్ దత్ దేవకి నందన వాసుదేవ సినిమాకు గాయకునిగా చేస్తున్నారు. ఈనెల 22న దేవకి నందన వాసుదేవ సినిమా రిలీజ్ కానున్నట్లు వారు తెలియజేయగా శ్రీ హర్షిణి విద్య సంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మూవీ టీంకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.

గ్రంథాలయ ఉద్యమ నేతలపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం పెద్దదోర్నాలలోని శాఖా గ్రంథాలయంలో పంచాయితీ కార్యదర్శి ఎన్ శివ కోటేశ్వరరావు విద్యార్థులకు గ్రంథాలయ ఉద్యమానికి పాటు పడిన ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, పాతూరి నాగభూషణంల చరిత్రలను వివరించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం నాయక్, గోపిరెడ్డి, డివి సుబ్బారెడ్డితో పాటు గ్రంథపాలకుడు దొండపాటి వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య పొందటం బాలల హక్కు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విద్యా హక్కు, నాణ్యమైన విద్యను పొందడం బాలల హక్కు అని ఎంఈవో పి ఆంజనేయులు తెలిపారు. బంగారుబాల్యం మూడో రోజు మన కోసం మనం కార్యక్రమంలో భాగంగా శనివారం యర్రగొండపాలెంలోని జడ్పి హైస్కూల్, కేజీబీవీలో సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ మాట్లాడారు. బాల కార్మిక వ్యవస్థ, బాలికల రక్షణ వంటి కార్యక్రమాలపై వ్యాస రచన, డిబెట్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో-2 మల్లు నాయక్, కేజీబీవీ ప్రిన్సిపాల్ తిరుమలాదేవి, జడ్పి హై స్కూల్ హెచ్ఎం పిచ్చిరావు, తిరుమల దేవి, ఉపాధ్యాయులు నంద గోపాల్, మురళీ, బాలునాయక్ పాల్గొన్నారు.

రామమూర్తినాయుడు మృతికి మాగుంట సంతాపం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు, మాజీ శాసనసభ్యులు నారా రామమూర్తినాయుడు మృతి పట్ల ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతాపం ప్రకటించారు. నారా రామమూర్తినాయుడు మరణవార్త తనకు ఎంతో దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. నారా రామమూర్తినాయుడు తెలుగుదేశం పార్టీ తరపున చంద్రగిరి నియోజకవర్గ శాసన సభ్యులుగా, ఎన్నో పదవులు నిర్వహించి చిత్తూరు జిల్లా ప్రజలకు ఎనలేని కషిచేసి ప్రజా నేతగా మంచి గుర్తింపు పొందారన్నారు. నారా రామమూర్తినాయుడు తనకు చిరకాల మిత్రులని, వారి కుటుంబంతో మాగుంట కుటుంబానికి ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

1.2 కిలోల గంజాయి పొట్లాలు స్వాధీనం

ముగ్గురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విక్రయించేందుకు చిన్న చిన్న పొట్లాలుగా కట్టిన 1200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని అది కలిగి ఉన్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు యర్రగొండపాలెం సిఐ సిహెచ్ ప్రభాకరరావు తెలిపారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 15న యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులో గల నక్కా బలైయ్య పొగాకు పొలం దగ్గర కొందరు వ్యక్తులు అక్రమంగా గంజాయి కలిగి ఉన్నారు. దానిని అమ్ముకోవటానికి గానూ చిన్నచిన్న పొట్లాలుగా తయారు చేస్తున్నట్లు తెలియడంతో అక్కడ

సిఐ ప్రభాకరరావు

ముగ్గురు వ్యక్తులు చెట్టు కింద ఒక సంచితో సహా ఉండి పోలీస్ వాహనం చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని ఆపి మధ్యవర్తుల సమక్షంలో విచారించగా వారు యర్రగొండపాలెంనకు చెందిన వనపర్తి బెనహర్, పఠాన్ సుభాని, రాచకొండ శ్రీకాంత్‌గా గుర్తించారు. వారి వద్ద ఉన్న సంచిని తనిఖీ చేయగా సంచిలో 1200 గ్రాముల గంజాయి పొట్లాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ ముగ్గురు నిందితులను మార్కాపురం కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

ఉపాధి హామీ ద్వారా

నాణ్యతతో సిసి రోడ్లను నిర్మించాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉపాధి హామీ ద్వారా చేపట్టిన సిసి రోడ్లను నాణ్యతతో నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న అభివద్ధి పనులను జిల్లా కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాపట్ల మండలం పశ్చిమ బాపట్ల వైయస్సార్ నగర్ లో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న అంతర్గత సిసి రోడ్లను ఆయన పరిశీలించారు. వలస కూలీలను నివారించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఉపాధి లేదనే కారణంతో జిల్లాను విడిచి ఎవరు వెళ్లరాదన్నారు. ఆయన వెంట డ్వామా పిడి విజయలక్ష్మి, తహశీల్దార్లు

సిసి రోడ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

సలిమా, పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్లు ఉన్నారు.

కుక్కల బెడద నుంచి ఉపశమనం

యానిమల్ బర్త్ కంట్రోల్ యూనిట్‌ను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని ప్రజల నుంచి రోజురోజుకూ ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో నగర పాలక సంస్థ అధికారులు స్పందించారు. నగరంలో వీధి కుక్కలను అదుపులోకి తీసుకుంటున్నారు. గత రెండు రోజుల నుంచి ఈ కార్యక్రమం నగరంలో మొదలైంది. శనివారం కొత్త కూరగాయల మార్కెట్ ప్రాంతంలో కుక్కలను అదుపులోకి తీసుకున్నారు. కుక్కలకు సంతానం లేకుండా ఆపరేషన్‌లు చేయించి, ఐదు రోజులు అదుపులో ఉంచుకున్న తరువాత తిరిగి వాటిని ఎక్కడ పట్టుకున్నారో తెచ్చి, అక్కడే వదిలేస్తారు. కుక్కలకు ఇచ్చిన

కుక్కలను పట్టుకుంటున్న సిబ్బంది

ఇంజక్షన్‌ల కారణంగా వాటి సంతానోత్పత్తి పెరగదు. ఇంజక్షన్ తీసుకున్న కుక్క కొద్దికాలానికి చనిపోతుంది. కుక్కలను నేరుగా చంపకూడదని ఉత్తర్వులు ఉన్నాయి. శనివారం కొత్త కూరగాయల మార్కెట్ ప్రాంతంలో కుక్కలను అదుపులోకి తీసుకునే కార్యక్రమాన్ని శానిటరి సూపర్‌వైజర్ ఎన్ పిచ్చయ్య, ఇన్స్‌పెక్టర్ షేక్ బాబ్జీ పర్యవేక్షించారు.

కమిషనర్ పరిశీలన

కొత్త మామిడిపాలెం గార్జేజి ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన యానిమల్ బర్త్ కంట్రోల్ యూనిట్‌ను కమిషనర్ కె వెంకటేశ్వరరావు శనివారం పరిశీలించారు. స్నేహ యానిమల్ సొసైటి ద్వారా కుక్కలను జియో ట్యాగింగ్ చేసి, వాటికి ఆపరేషన్లు చేయిస్తున్నామని తెలిపారు.

సభ్యత్వ నమోదు వేగవంతం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివారం యర్రగొండపాలెం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ టిడిపిలో సభ్యత్వం ఉండడంతో ఆ కుటుంబానికి పార్టీ అండదండలు ఎప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్, మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, ఏరువ మల్లికార్జునరెడ్డి, వలరాజు, నాయకులు జడ్డా రవి, భట్టు సుధాకర్‌రెడ్డి, మాబు, సంజీవరెడ్డి, కొత్తమాసు సుబ్రమణ్యం పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎరిక్షన్‌బాబు

సుధీర్‌కుమార్ మృతికి ఎరిక్షన్‌బాబు నివాళి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పట్టణంలోని ఇందిరా నగర్‌లో నివాసం ఉంటూ మండలంలోని నరసాయిపాలెం సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ముండ్ల సుధీర్ కుమార్ (చంటి) అనారోగ్యంతో మతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు సుధీర్ కుమార్ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానన్నారు. మండలంలోని సచివాలయ ఉద్యోగులు కూడా సుధీర్ కుమార్‌కు నివాళులర్పించారు. మంచి మిత్రుడిని కోల్పోయామని కన్నీరు పెట్టుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్దెల అచ్చయ్య, జడ్డా రవి, కాకర్ల కోటయ్య, చేకూరి సుబ్బారావు, శనగా నారాయణరెడ్డి, ముండ్ల సురేష్, షేక్ వలి, గర్నెపూడి వినయ్ కుమార్, మెడబలిమి అచ్యుతరావు, చేదూరి కిశోర్‌తో పాటు నాజ్‌బాషా, ఆదిమూలపు జీవరత్నం, జినుకూటి రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం భవన సముదాయంలోని గ్రామ సచివాలయానికి ప్రదర్శనగా వెళ్లి సందర్శించారు. ఇండస్ట్రియల్ విజిట్ కోసం విద్యార్థులు గ్రామ సచివాలయానికి వెళ్లారు. ఒకేషనల్ ట్రైనర్ నయాబ్ రసూల్ ఐటీ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు సచివాలయంలో ఉద్యోగుల విధులు, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన సాంకేతికపరమైన పలు అంశాలపై అక్కడి ఉద్యోగుల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ప్రేమ్ చంద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా యర్రగొండపాలెం పట్టణంలోని శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శనివారం వివిధ పాఠశాలల విద్యార్థినులకు ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రథమ బహుమతిని ముద్ర స్కూల్ విద్యార్థినులు, ద్వితీయ బహుమతిని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు, తృతీయ బహుమతిని వికాస్ ఉన్నత విద్యార్థినులు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రంథపాలకురాలు కటికల ఝాన్సీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

18న బాలల హక్కులపై సదస్సు

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఈనెల 18న సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఆంధ్రప్రదేశ్ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ డి సుధ తెలిపారు. హక్కుల పట్ల విద్యార్థులకు బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అవగాహన కల్పిస్తారని అన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు సంతమాగులూరుహై స్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. మండల స్థాయి అధికారులుఅందరూ పాల్గొనాలని కోరారు.

నేటి నుంచి ఆటల పోటీలు

ప్రజాశక్తి - బాపట్ల

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల 2024- 25 వార్షిక రెండో దశ క్రీడా, సాంస్కృతిక, సాహిత్య పోటీలు ఈనెల 17 నుండి 20వరకు బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరుగుతాయని డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ జి కరుణాసాగర్ తెలిపారు. కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని 19 అనుబంధ వ్యవసాయ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీల ప్రారంభోత్సవానికి వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆర్ శారద జయలక్ష్మి దేవి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుంటూరు డిప్యూటీ మేనేజర్ ఎస్ జవహర్ హాజరవుతారని తెలిపారు. అసోసియేటెడ్ డీన్ పి ప్రసూనరాణి, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని ఎఓ కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. తిమ్మాయపాలెం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన శిక్షణలో ఆయన మాట్లాడుతూ పొగాకు బదులు అపరాలు, మొక్కజొన్న పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. పొగాకు ఉత్పత్తుల వలన ఆరోగ్యం దెబ్బతింటున్నదని అన్నారు. కార్యక్రమంలో ఆత్మ బీటీఎం శేషారావు, వ్యవసాయ సహాయకులు ఖాజాబీ పాల్గొన్నారు.

సిమెంటు బల్లలు ఏర్పాటు

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల వినియోగార్థం రొటేరియన్స్ జాగర్లముడి శివకుమారి, మలాది శ్రీనివాసరావు, కొల్లిపర నాగయ్య, చందోలు అంజమ్మ ఆర్థిక సౌజన్యంతో శ్రీనగర్ 2వ లైన్‌లో ఒకటి, మధురానగర్లోని అపార్ట్మెంట్ దగ్గర మూడు, మొత్తం 4 సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. ఇవి ఇక్కడ ప్రాంత పౌరులకు ఉపయోగపడతాయని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య పేర్కొన్నారు. ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఎజి మహమ్మద్ రఫీ, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, లేవి ప్రసాద్, కాకర్ల వెంకటేశ్వర్లు, గురు శేఖర్, కొల్లిపర నాగయ్య, విష్ణు, కృష్ణ, గుర్రం హరిబాబు, అంజమ్మ, సుబ్బారావు పాల్గొన్నారు.

భవిష్యత్తు వైపు బాలల అడుగులు

ప్రజాశక్తి - ముండ్లమూరు

బాలలు బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని, ఆ విధంగా తల్లి, దండ్రులు శ్రద్ధ వహించాలని ఎంపిడిఓ ఆర్ జనార్ధన్ అన్నారు. బంగారు బాల్యంలో భాగంగా మూడో రోజు మన కోసం మనం కార్యక్రమం స్థానిక కెజిబివి పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఇన్చార్జి తహశీల్దారు శ్రీకాంత్, ఎంఇఒ జె సుబ్బారావు, కెజిబివి ప్రిన్సిపాల్ ఆవుల సునీత పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని ఈపూరు గ్రామంలో బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులతో శనివారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అంగన్వాడి సూపర్వైజర్ పి నాగరాజుకుమారి, హెల్త్ సూపర్వైజర్ జిఎంఎస్‌కె అరుణ, ఎఎన్ఎంలు, ఆశ, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుదేశం సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

తెలుగుదేశం ఎల్లప్పుడూ కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని తెలుగు యువత నాయకులు కొనకాల రవి కిరణ్ అన్నారు. బలుసులపాలెంలో సభ్యత నమోదు సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి తనయుడు కొనకాల రవికిరణ్ ప్రారంభించారు. టిడిపి గ్రామ అధ్యక్షుడు పేరం శంకర్ బాబు,శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం 3వ రోజు గ్రంథాలయ ఉద్యమకారులైన ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణ, పాతూరు నాగభూషణం చిత్రపటాలకు పూల దండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి, ఉపాధ్యాయుడు కోడెల శ్రీనివాసరావు, రిటైర్డ్ లెక్చరర్ ఎండి అల్తాఫ్ పాల్గొన్నారు.

కొల్లూరు : స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధికి సేవలు అందించిన మహనీయుడు, గ్రంథాలయ ఉద్యమ పితామహుడైన అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి జివిఎల్ శేషసాయి పూల మాల వేసి గ్రంథాలయ అధికారి వై రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. వకృత పోటీలకు శేష సాయి, రాంబాబు, శ్రీనివాసరావు న్యాయ నిర్ణీతగా ఉన్నారు. కార్యక్రమానికి విజయలక్ష్మి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రమా కుమారి మాట్లాడుతూ గ్రంథాలయాల కోసం ఉద్యమించిన రంగనాథ్, అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం గురించి వివరించారు. కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు బలిశెట్టి శ్రీనివాసరావు,

భట్టిప్రోలు మాటూరు గ్రంథాలయంలో వారోత్సవాలు

లైబ్రరియన్ కలపాల సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

పంగులూరు : జాతీయ గ్రంథాలయ ఉద్యమంలో ఎంతో మంది మహనీయులు పాల్గొని దేశవ్యాప్తంగా గ్రంథాలయాలు నిర్మించేందుకు ఉద్యమాలు నడిపారని, వారి చరిత్ర తెలుసుకోవడమే నేటి యువతకు ఆదర్శమని గ్రంథ పాలకుడు కనుమూరి సంజయ్ బాబు అన్నారు.

చీరాల : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణంకు ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డి ధనమ్మ, బి బ్రహ్మారెడ్డి, వలివేటి మురళీ కృష్ణ, చుండూరి కృష్ణమూర్తి, ఎం లూకా, రవికుమార్, వడలి రాధాకృష్ణ, రాణిమ్మ, కె కిషోర్ బాబు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే పల్లె నిద్ర

ప్రజాశక్తి - కారంచేడు

ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల పోలీసు అధికారులు మండలంలో పల్లె నిద్ర నిర్వహించారు. పోలీసు అధికారులు వారి పరిధిలోని గ్రామాల్లో రాత్రి బస చేసి గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు. గ్రామాల్లో వున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించారు. అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ కారంచేడులో పల్లెనిద్ర నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖను ప్రజలకు చేరువ చేసేందుకు ఎస్పీ తుషార్ డూడి పల్లె నిద్ర నిర్వహిస్తు న్నారని అన్నారు. వ్యక్తిగతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిసి కెమెరాల వలన ఉపయోగాలు

ప్రజలతో మాట్లాడుతున్న ఎఎస్‌పి విఠలేశ్వర్

ఉన్నాయని అన్నారు. దేవాలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీతో పాటు ఇంకొల్లు సిఐ రమణయ్య. ఎంటి ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, కారంచేడు ఎస్ఐ వెంకట్రావు పాల్గొన్నారు.

'సెయింట్‌ఆన్స్'లో అలరించిన పోటీలు

ప్రజాశక్తి - చీరాల

పర్యావరణం పరిరక్షణపై విద్యార్థి దశ నుండే అవగాహన అవసరమని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జీనా జేవియర్ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చిన్నారులకు పర్యావరణ పరిరక్షణపై అవగా హన కల్పించే విధంగా వివిధ రకాల ఫ్యాన్సీ, గ్రీనరీ దుస్తుల పోటీలు శనివారం నిర్వహించారు. ఒకటి నుండి 6వ తరగతి విద్యార్థులు హాజరై రకరకాల దుస్తులు ధరించి ఎంతగానో అలరించారు. స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ ఎల్లా ట్రెసా మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. డ్రెస్ కాంపి

వివిధ రకాల ఎన్విరాన్మెంట్ దుస్తులతో విద్యార్థులు

టేషన్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అందరినీ వారి తల్లిదండ్రులు ఎన్విరాన్మెంట్ ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్‌కు సిద్ధం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు

ప్రజాశక్తి - పంగులూరు

ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదాని కంపెనీకి చెందిన విద్యుత్ స్మార్ట్ మీటర్లను శనివారంత బిగించారు. ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిలో ఈ స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారు. తహశీల్దారు, ఎంపిడిఒ, ఎంఇఒ, రైతు సేవ కేంద్రాలు, సచివాలయాలు, ఆరోగ్య కేంద్రం, గృహ నిర్మాణ శాఖ, సొసైటీ భవనం, జెడ్‌పి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు, పంచాయతీ, అంగన్వాడీ, వీధిలైట్లు తదితర అన్నింటికీ స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారు. 50 ప్రభుత్వ కార్యాల యాల్లో బిగించాల్సి ఉండగా ఇప్పటికీ 20 మీటర్లను బిగించినట్లు సిబ్బంది తెలిపారు. ఒక్కోమీటర్ రూ.13 వేలు అవుతుందని తెలిపారు. ఈ రూ.13వేలను వినియోగదారులు భరించాల్సి ఉందని తెలిపారు. సెల్ ఫోను రీఛార్జి తరహాలో ప్రతి నెల ముందుగానే రీ చార్జి చేయించుకోవాలని, లేకుంటే

తహశీల్దారు కార్యాలయంలో స్మార్ట్‌మీటర్ బిగిస్తున్న దృశ్యం

విద్యుత్ సరఫరా జరగదని చెబుతున్నారు. నెల ముందుగానే బిల్లు చెల్లిస్తేనే విద్యుత్ కార్యాలయంలో బిల్లు వస్తుందని, లేకుంటే విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని చెప్పారు. మొదటగా ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లను బిగించి తరువాత ఇళ్లు, వ్యవసాయ పంపు సేట్లకు బిగిస్తారని తెలుస్తుంది.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వాణి

బాలలను కాపాడటం అందరి బాధ్యత

ప్రజాశక్తి - బాపట్ల

బాలలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని సీనియర్ సివిల్ జడ్జి జి వాణి అన్నారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాలు సమూలంగా రూపుమాపాలని అన్నారు. బాలలు బడిలో చదువుకునే దిశగా కృషి జరగాలని అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి కె ఉమా మాట్లాడుతూ బాల్య వివాహాలు పూర్తి స్థాయిలో కట్టడి చేస్తున్నామని అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ ఆరోగ్య ప్రమీల మాట్లాడుతూ ఆదరణ, రక్షణ కోల్పోయిన బాలలను కమిటీ ముందు ప్రవేశపెడితేనే పూర్తిస్థాయి పునరావసం కల్పించగలమని అన్నారు. నేరాల్లో చిక్కుకున్న బాధిత బాలికలకు సహకారం అందించే విధంగా పోలీసులు ఫోక్సో కేసు వివరాలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అందించాలని అన్నారు. బాలలు బడి మానివేయడానికి కారణాలను అన్వేషించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే దిశగా కృషి చేస్తామని డిఇఒ ఎస్ పురుషోత్తం చెప్పారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి సత్యప్రసాద్ మాట్లాడుతూ బాలల హక్కులు కాపాడే క్రమంలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. బాలలపై జరిగే నేరాలను ఉపేక్షించకుండా నేరస్థులపై తగిన కేసులు కడుతున్నామని డిఎస్పి జి రామాంజనేయులు తెలిపారు. జాతీయ బాలల హక్కుల కమిషన్ ఆదేశాలతో ప్రతి మూడు నెలలకు ఒకసారి బాల కార్మిక విముక్తికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ డివి శివప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పి ఫ్రాన్సిస్ తంబి, ప్రోగ్రాం డైరెక్టర్ చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సిడిపిఒలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

భానుచంద్రమూర్తికి ఘన సన్మానం

ప్రజాశక్తి - చీరాల

ఆంధ్రరత్న హైస్కూల్లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పవని భానుచంద్ర మూర్తి ఆంధ్రప్రదేశ్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సందర్భంగా పాఠశాలలో శనివారం ఘనంగా సన్మానించారు. ఎంఇఒ పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు, పి సుధారాణి మాట్లాడుతూ జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ పురస్కారాలు అందించే కార్యక్రమంలో ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం పాఠశాలకు గర్వకారణం అన్నారు. అనంతరం హెచ్ఎం బి సాల్మన్ రాజు, స్టాఫ్ సెక్రెటరీ వై గాంధీ తదితరుల సమక్షంలో భానుచంద్రమూర్తిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కె రాజేంద్ర ప్రసాద్, వెలుగొండారెడ్డి, యల్లమందేశ్వరరావు, రమణరావు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె

లివింగ్ హొూప్ మినిస్ట్రీస్ పాస్టర్ గూడూరు మధుబాబు సతీమణి సుమని పట్టణంలోని అరుణ శ్రీ వికలాంగుల సంక్షేమ సేవా సంఘం సభ్యులు 40 మందికి దుప్పట్లు, స్వీట్స్ పంపిణీ చేసినట్లు సంక్షేమ సంఘం అధ్యక్షులు జానం మురళి కృష్ణ తెలిపారు. ఈ మేరకు పంపిణీ చేసినట్లు తెలిపారు. వికలాంగుల సంక్షేమ సంఘం కోశాధికారి షేక్ ఖాదర్‌వలీ, దోవ గోపీనాథ్, ఓబుల్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి - వేటపాలెం

పారిశుద్ధ్య పనులపై అలసత్వం వహించరాదని పంచాయతీ ప్రత్యేక అధికారి కె ఉమా అన్నారు. మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ కార్యాలయం నందు సిబ్బందిని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. పారిశుధ్య పనులు వీధి దీపాల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా రెండు సచివాలయాలను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తాటి మాల్యాద్రిరావు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత శిక్షణ ప్రారంబసభలో కలెక్టర్ జె వెంకట మురళి

సభలో మాట్లాడుతున్న మేయర్ గంగాడ సుజాత

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

డిఎస్‌సి ఉద్యోగాలకు ప్రభుత్వమే ఉచితంగా శిక్షణ ఇవ్వడం శుభపరిణామమని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రభుత్వం మెగా డిఎస్‌సి ప్రకటించనున్న నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు స్థానిక సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణను శనివారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటాలకు పుష్పమాల వేసి నివాళులు అర్పించారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే 17వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. జిల్లాకు 700పోస్టు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వమే 220మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడానికి శ్రీకారం చుట్టిందన్నారు. పోరాడితే పోయేదేమీ లేదు దాస్య శంకలాలు తప్ప అంటూ కారల్ మార్క్స్ సూక్తులను ఆయన గుర్తు చేశారు. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలంటూ స్ఫూర్తి దాయక ప్రసంగం చేశారు. కష్టపడి చదివి ఉద్యోగాలుపొంది కుటుంబానికి అండగా ఉండాలన్నారు. డిఎస్‌సి అభ్యర్థులకు ప్రభుత్వమే ఉచితంగా శిక్షణ ఇస్తుందని సాంఘిక సంక్షేమ సాధికారత జిల్లా అధికారి జె రాజా దెబోరా అన్నారు. ప్రస్తుతం 43మంది అభ్యర్థులకు శిక్షణ ప్రారంభించినట్లు తెలిపారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కల్పించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఎస్ రాజశేఖర్ బాబు చెప్పారు. కార్యక్రమంలో బిసి సాధికారత జిల్లా ఇంచార్జ్ అధికారి రాజేష్ దాసు, తహశీల్దారు సలీమా పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్ : వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా అన్నారు. రానున్న మెగా డిఎస్‌సి కోసం బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన అభ్యర్థులకు బిసి స్టడీ సర్కిల్ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణను మేయర్ గంగాడ సుజాతతో కలిసి శనివారం ప్రారంభించారు. జిల్లాలో వెనుకబడిన వర్గాలకు చెందిన 220మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి 235మంది శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వీరందరికి రెండు నెలల పాటు శిక్షణతోపాటు రూ.3వేల స్టైఫండ్, స్టడీ మెటీరియల్ కోసం మరో రూ.వెయ్యి నగదు ఇస్తారని తెలిపారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. 1993లో తన విద్యాభ్యాసం పూర్తయిందని, పట్టుదలతో సాధన చేసి ఆ తరువాత ఏడాదే మొదటి ప్రయత్నంలోనే డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యానన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా కూడా మూడో తరగతి చదువుతున్నప్పుడే ఐఎఎస్ కావాలని లక్ష్యాన్ని పెట్టుకుని చిన్న వయస్సులోనే కల సాకారమయ్యేలా నిరంతరం అభ్యసించారని మేయర్ కొనియాడారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి అంజల, సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, మైనార్టీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధనలక్ష్మి, వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి అర్చన పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

పిల్లల ఆరోగ్య పరిరక్షణపై మరింత దృష్టి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తమ పర్యవేక్షణలో ఉన్న పిల్లలను సొంత బిడ్డలుగా భావించి వారి ఆరోగ్య పరిరక్షణపై అంగన్‌వాడీలు మరింత దృష్టి పెట్టాలని కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా ఆదేశించారు. 'బంగారు బాల్యం' కార్యక్రమంలో నిర్వహిస్తున్న బంగారు బాలోత్సవాల్లో ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.మాధురి, పలువురు సిడిపిఒలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌పి ఏఆర్ దామోదర్

సైబర్ నేరాల అడ్డుకట్టకు అవగాహనే అస్త్రం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సైబర్ నేరాల అడ్డుకట్టకు అవగాహనే అసలైన అస్త్రమని ఎస్‌పి ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 112 కాల్స్ పై సిబ్బంది నిత్యం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట ఒంగోలు డిఎస్‌పి ఆర్ శ్రీనివాసరావు, వన్ టౌన్ సిఐ నాగరాజు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో ఉన్న 300 రైతు సేవా కేంద్రాలను 150 క్లస్టర్ పాయింట్లుగా ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబందించి శిక్షణ శిబిరంలో ఆయన శనివారం మాట్లాడారు. ఖరీఫ్ 2024-25లో ధాన్యం మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. గ్రేడ్ ఎ రకానికి క్వింటాలుకు రూ.2,320, సాధారణ రకం క్వింటా రూ.2,300 చెల్లించనున్నట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోతాలు, కల్లాల వద్ద ధాన్యం వాహనాలలోకి ఎక్కించడానికి కూలీలకు ఇవ్వాల్సిన హమాలి ఖర్చు, మిల్ పాయింట్‌కు చేరడానికి అయ్యే రవాణా ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఒక వేళ రైతులు సదరు ఖర్చును భరించినట్లయితే ఖర్చు చేసిన మొత్తం సొమ్ము నేరుగా రైతు ఖాతాలో జమ అవుతుందన్నారు. ధాన్యం రవాణా చేసేప్పుడు జిపిఎస్ అమర్చిన వాహనంలో మాత్రమే రవాణా చేయాలని

శిక్షణ ప్రారంభిస్తున్న సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

చెప్పారు. అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. జిల్లాలోని 65రైసు మిల్లుల్లో రైతుకి అందుబాటులో ఉన్న నచ్చిన రైస్‌మిల్లుకి ధాన్యం రవాణా చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన నాణ్యతా ప్రమాణాల మేరకు వ్యర్థాలు 1శాతం, రంగు మారిన ధాన్యం 5శాతం, తేమ శాతం 17శాతం వరకు ఉండవచ్చని తెలిపారు. డిఎస్ఒ ఈబి విలియమ్స్, బాపట్ల ఆర్‌డిఒ పి గ్లోరియా, జిల్లా వ్యవసాయాధికారి వై రామకృష్ణ పాల్గొన్నారు.

గెలుపోటములు ముఖ్యం కాదు: ఎస్పీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గెలుపోటములు ముఖ్యం కాదని, క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఎస్‌పి ఏఆర్ దామోదర్ పోలీసులకు సూచించారు. స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా పోలీసు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్- 2024ను శనివారం ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు మార్చ్ పాస్ట్ నిర్వహించగా, స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచికగా ఎస్‌పి బెలూన్లు ఎగరేశారు. గత స్పోర్ట్స్ మీట్ లోని వ్యక్తిగత ఛాంపియన్ కాటం శ్రీను (పిసి.973) క్రీడా జ్యోతిని ఎస్‌పికి అందజేయగా ఆయన వెలిగించి క్రీడలు ప్రారంభించారు. స్పోర్ట్స్ మీట్ ఈనెల 16, 17 తేదీల్లో వ్యక్తిగత, జట్టు విభాగాల్లో అథ్లెటిక్స్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, క్రికెట్ వంటి ఆటలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి

ఆటలపోటీలను ప్రారంభిస్తున్న ఎస్పీ దామోదర్

(అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్‌పి అశోక్ బాబు, ఎస్‌బి డిఎస్‌పి సురేష్ బాబు, ఒంగోలు డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు, దర్శి డిఎస్‌పి లక్ష్మీనారాయణ, మార్కాపురం డిఎస్‌పి యు నాగరాజు పాల్గొన్నారు.

మద్యం అక్రమంగా తరలిస్తున్న మహిళ అరెస్ట్

ప్రజాశక్తి - చీరాల

మద్యం అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై వివిధ ప్రాంతాల్లో ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం దాడులు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని కావూరివారిపాలెంలో ఒక మహిళ అనుమతికి మించి మద్యం బాటిళ్లతో పట్టుబడినట్లు తెలిపారు. దింతో

మహిళను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు

ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆమె వద్ద నుండి 13 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖా పరంగా తాము నిరంతరం దాడులు నిర్వహిస్తామని తెలిపారు. ఎవరూ బెల్టు షాపులు నిర్వహించరాదని హెచ్చరించారు.

ఎన్ఎంఎంఎస్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి - పంగులూరు

అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మండలంలోని చందలూరు హైస్కూల్లో శనివారం నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ మోడల్ పరీక్షకు 270 మంది విద్యార్థులు హాజరయ్యారు. చందలూరు గ్రామానికి చెందిన అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డేపల్లి వీరనారాయణ పరీక్ష నిర్వహణకు అవసరమైన మెటీరియల్ సమకూర్చ డంతో పాటు పరీక్ష రాయటానికి వచ్చిన విద్యార్థులు, వారి వెంట వచ్చిన ఉపాధ్యాయులకు భోజన వసతి కల్పించారు. పాఠశాల హెచ్ఎం చందలూరు గిరిజ, అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎంపిడిఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఎంపిడిఒ శ్రీనివాసరావు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలసి ఆయన భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అనే విషయాలు తెలుసు కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి అందరు కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం వేణుమాధవ్, ఈ పోలీసురావు పాల్గొన్నారు.

నూతన డిజైర్ కారు ఆవిష్కరిస్తున్న మారుతి మేనేజర్

మారుతీ న్యూ డిజైర్ ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

స్థానిక కొత్తపేట జాతీయ రహదారిలోని ఆర్‌టిఓ కార్యాలయం సమీపంలోని జయలక్ష్మి ఆటో మొబైల్స్ మారుతి షోరూంలో అత్యాధునిక ఫీచర్స్ కలిగిన న్యూ డిజైర్ కారు ప్రారంభోత్సవ వేడుకలు షోరూం మేనేజర్ ఎస్‌కె గయాజ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఎఎంవిఐ కె రవి నాయక్, సిబ్బంది కృష్ణ ఉన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మండలంలోని ఏల్చూరు కెజిబివి విద్యాలయం విద్యార్థులకు ఎపియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో శనివారం పండ్లు పంపిణీ చేశారు. ఎంపిడిఒ జ్యోతిర్మయి, ఎంఇఒ దినేష్ కుమార్, శ్రీలక్ష్మి, సుబ్బారావు, బి కృష్ణారెడ్డి, ఓర్సు కొండలు, ఎ కోటేశ్వరరావు, ఎం సుబ్బారావు, షేక్ నాగూర్ వలి, బాలాంజనేయులు, మారుతి సుబ్బారావు, బి వెంగళరెడ్డి పాల్గొన్నారు.

జువ్వలపాలెంకు ఆర్టీసీ బస్సు ఏర్పాటు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

తెనాలి ఆర్టీసీ డిపో నుండి జువ్వలపాలెం వరకు నైట్ హాల్ట్ బస్సు ఏర్పాటు చేసినట్లు ప్రజా సంఘాల నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య తెలిపారు. తెల్లవారు జామున 4 :15 నిమిషాలకు బయలు దేరుతుందని అన్నారు. లంక గ్రామాల ప్రజల విన్నపాన్ని మన్నించి బస్సు ఏర్పాటు చేసిన డిపో మేనేజర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

చైర్మన్లను నియమించాలి

ప్రజాశక్తి - చీరాల

ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు జ్యూడిషియల్ పవర్ కల్పించి చైర్మన్లను నియమించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం, ఎం జూలియన్ డిమాండ్ చేశారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద విలేకర్లతో మాట్లాడారు. గిరిజన నాయకులు గంట సుబ్బారావు, కాకుమాను రవి, గొర్రెముచ్చు ఏలీయా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వినోద్..

విద్యారంగ సమస్యలపై స్పందించిన ప్రభుత్వం

మహా ధర్నా వాయిదా: ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, దీంతో ఈ నెల 18న జరిగే మహా ధర్నాను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ తెలిపారు. స్థానిక ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో సిహెచ్.వినోద్ మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ 18వ తేదీ మహాధర్నా పిలుపుతో ప్రభుత్వం స్పందించి రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించారన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనివార్య కారణాలతో అందుబాటులో లేకపోవడంతో మంత్రి ఓఎస్‌డి ఆకుల వెంకట రమణ రాష్ట్ర బందంతో చర్చించారన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న 10 రకాల అంశాలపైన ప్రభుత్వానికి నాయకత్వం విన్నవించారని, ప్రభుత్వం తరపున అధికారులు నాయకత్వం చెప్పిన అంశాలపై సానుకూలంగా స్పందించారన్నారు. ఈ అంశాలపై త్వరలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడిస్తామని హామీ ఇచ్చారన్నారు. విన్నవించిన అంశాలపైన స్పష్టత రాకపోతే ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందనతో ఈనెల 18న జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు సిహెచ్ వినోద్ ప్రకటించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చుండూరి రవిబాబు

వైసిపి అభివృద్ధికి కృషి

ఒంగోలు సమన్వయకర్త చుండూరి రవిబాబు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేయూతతో ఒంగోలు నియోజకవర్గంలో వైసిపిని అభివృద్ధి చేసేందుకు పాటుపడతానని ఒంగోలు నియోజకవర్గ నూతన సమన్వయకర్త చుండూరి రవిబాబు అన్నారు. నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమితులైన ఆయన మొదటిసారిగా శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు. తమమీద నమ్మకంతో తనను నియోజకవర్గ సమన్వయకర్తగా ఎంపిక చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అందుకు సహకరించిన రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఒంగోలు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, పార్టీ నగర అధ్యక్షులు కటారి శంకర్, వైసిపి ఒంగోలు కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ ఇమ్రాన్‌ఖాన్, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, కొత్తపట్నం జడ్పీటిసి సభ్యురాలు శారద, వైసిపి సీనియర్ నాయకులు కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించాలి

విద్యుత్ శాఖ మంత్రి ఓఎస్‌డి సాంబశివరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి ఓఎస్‌డి(ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) ఏవి సాంబశివరావు ఆదేశించారు. ఒంగోలు ఏపిసిపి డిసిఎల్ ఎస్ఇ కార్యాలయంలో శనివారం విద్యుత్ శాఖ అధికారులతో ఆయన ఆర్‌డిఎస్‌ఎస్ పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డి సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శాఖను కొత్తపుంతలు తొక్కిస్తున్నారని, ఒక వైపు ప్రస్తుతం అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంతో పాటు బిల్లు ప్రవేశపెడుతూ బిజీబిజీగా ఉన్నారన్నారు. మరో వైపు క్షేత్ర స్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు చూపిస్తున్నారని, రియల్ టైం లో సమస్యల పరిష్కారానికి నేరుగా మంత్రి గొట్టిపాటి చొరవ తీసుకుని కీలక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారన్నారు. కీలక సమస్యల పరిష్కార బాధ్యతలను ఓఎస్‌డిలకు అప్పగించారని, వారు క్షేత్ర స్థాయిలో ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా పై పలు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా అధికారులకు మంత్రి రోడ్ మ్యాప్ ఇచ్చామన్నారు. అతి త్వరలోనే నిర్దేశిత లక్ష్యాలను అందుకుంటామనే ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే శాఖాధికారుల దృష్టికి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సమావేశంలో ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ కట్టా వెంకటేశ్వర్లు, ఎపి ట్రాన్స్‌కో ఎస్ఈ ఎ.శ్రీనివాసరావు, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ కె.సుబ్బారావు, ఆపరేషన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ పాల్గొన్నారు.

బైకుల చోరీ కేసులో

ముగ్గురు నిందితులు అరెస్టు

- 33 మోటారుసైకిళ్లు, 4 కిలోల గంజాయి స్వాధీనం
- ఎస్‌పి ఏఆర్.దామోదర్ వెల్లడి

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వరుస బైక్ దొంగతనాలు మరియు గంజాయి అమ్మకానికి పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 33 మోటార్ సైకిళ్లు, నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వివరాలను వెల్లడించారు.

ఒంగోలు నగరంలో మోటార్ సైకిళ్ల దొంగతనం చేస్తున్న వారిపై పోలీస్ వారు నిఘా ఉంచిన నేపథ్యంలో సిఎస్‌ఆర్ శర్మ కాలేజ్ జంక్షన్ దగ్గర ముగ్గురు వ్యక్తుల కదలికలను గురించి ఒంగోలు వన్‌టౌన్ సిఐ నాగరాజుకి సమాచారం అందింది. డి.ఎస్.పి ఆర్.శ్రీనివాసరావు పర్యవేక్షణలో సిఐ నాగరాజు సిబ్బందితో ఆ ప్రదేశానికి చేరుకున్నారు. పోలీసులను చూసి.. నిందితులైన కందుకూరుకు చెందిన కుంచాల శివప్రసాద్, ఉప్పు శ్రీకాంత్, ఒంగోలుకు చెందిన సహాద్దీన్ సర్దార్ పారిపోవటానికి ప్రయత్నించగా అంతటా పోలీసు వారు వారిని అదుపులోకి తీసుకొని.. విచారించారు. వారి వద్ద 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని పూర్తి స్థాయిలో విచారించగా వారు 33 మోటార్‌సైకిళ్ల దొంగతనం చేసినట్లు మధ్యవర్తుల సమక్షంలో అంగీకరించారు. వారి నుంచి బైకులను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ దొంగతనం కేసులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎలాగైనా ఛేదించాలనే పట్టుదలతో కృషి చేసిన ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు , ఒంగోలు వన్ టౌన్ సిఐ వై. నాగరాజు, ఏఎస్ఐలు కె.సురేష్, షేక్ నాయబ్ రసూల్, హెచ్‌సిలు సాయి, జి.విజయ కుమార్, కానిస్టేబుల్ అనిల్‌ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రాలను మరియు రివార్డ్‌లను ప్రకటించారు.

సిఐ నగరాజును అభినందిస్తున్న ఎస్‌పి దామోదర్

'ఎన్‌క్యాప్ నిధుల' కార్యక్రమాలపై పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థ ద్వారా ఎన్‌క్యాప్ నిధులతో ఒంగోలులో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రాంతాలను కలెక్టర్ తమీమ్ అన్సారియా శనివారం పరిశీలించారు. ఎన్‌క్యాప్ నిధులు ఒంగోలు అభివృద్ధికి సుమారు రూ.4 కోట్లు మంజూరు అయ్యాయని, వాటి వినియోగానికి తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ కార్పొరేషన్ అధికారులతో చర్చించారు. ఎన్‌క్యాప్ నిబంధనల ప్రకారం ఇందుకు సంబంధించి ప్రణాళికలు తయారు చేశామని కమిషనర్ వెంకటేశ్వరరావు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. భాగ్యనగర్ నాలుగో లైన్‌లో రోడ్డు నిర్మించి, గ్రీనరీ అభివృద్ధి చేస్తున్నామని, కిమ్స్ ఆసుపత్రి వద్ద గ్రీనరీ అభివృద్ధి చేస్తున్నామని, దిబ్బలరోడ్డులో పార్కు ఏర్పాటు చేస్తున్నామని కమిషనర్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. పనులు ప్రతిపాదిత ప్రాంతాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ వెంట కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎంఈ చంద్రయ్య, డిఈఈ పద్మజా, ఎఈలు, ఆర్డీఓ, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

భాగ్యనగర్‌లో కమిషనర్ వెంకటేశ్వరరావు పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగర పర్యటనలో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు శనివారం భాగ్యనగర్ సచివాలయం పరిధిలో పర్యటించారు. అక్కడ ఓవర్ హెడ్ ట్యాంకు రిజర్వాయర్‌ను పరిశీలించి, ఆ ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలు తీసేయాలని సిబ్బందికి సూచించారు. రిజర్వాయర్ పక్కన ఉన్న పార్కును పరిశీలించారు. మూడోలైన్ పార్కులో పర్యటించి వాకర్స్‌తో మాట్లాడారు. భాగ్యనగర్ ప్రాంతంలో పర్యటించి అక్కడ కాలువ పూడిక తీత పనులు పరిశీలించారు. కాల్వలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి సంబంధిత శానిటేషన్ సెక్రటరీకి షోకాజ్ నోటీసు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట కార్పొరేషన్ డిఈఈ పద్మజా, ఎఈ రాజశేఖర్, టిపిఓ బాబురావు, టిపిఎస్ నారాయణ, ట్యాప్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ఉన్నారు.

సభలో గళం ఏదీ?

అసెంబ్లీ సమావేశాల్లో జిల్లా సమస్యలపై గళం విప్పే నాథుడే కరువయ్యాడు. పాలకపక్ష సభ్యులు అందరూ ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడుతున్నారు. జిల్లా సమస్యలపై దృష్టిలేదు. ఇక ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఇద్దరూ సభకు దుమ్మా కొట్టారు. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ నిర్ణయంతో సభకు దూరంగా ఉన్నారు. దీంతో సభలో కనీసం ప్రతిపక్ష సభ్యుల గళమైనా ఉంటుందని ఆశిస్తే అదీ కనిపించలేదు. బడ్జెట్ సమావేశాలు కావడంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. జిల్లాకు నిధులపైనే అందరి ఆశలూ ఉన్నాయి. కేటాయింపులు చూస్తే నిరాశే మిగిలింది. ప్రధానంగా వెలిగొండ ప్రాజెక్టుకు కేవలం రూ.394 కోట్లు కేటాయించారు. రూ.2 వేల కోట్లకుపై గానే అవసరం ఉంది. అరకొర కేటాయింపులకే సిఎం చంద్రబాబును కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. వాస్తవానికి ఈ ప్రాజెక్టు పరిధిలో భారీ అవసరాలున్నాయి. ప్రధానంగా నిర్వాసితులకే రూ.వెయ్యి కోట్లకుపైగా ప్యాకేజీల రూపంలో ఇవ్వాలి. మిగిలిన పనులకు ఎన్ని రూ.కోట్లు నిధులు కావాలో అధికారులు అంచనా కూడా వేశారు. పైగా రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పిన మంత్రులు కేటాయింపులపై దృష్టి సారించలేదు. ప్రాజెక్టును సందర్శించిన ఇరిగేషన్ మంత్రి రామానాయుడికి పరిస్థితి అర్థమైంది. నిధుల కేటాయింపుల్లో మాత్రం ఆయన స్పందన దానికి తగ్గట్టుగా కనిపించలేదు. ఉమ్మడి ప్రకాశంలోని ఇద్దరు మంత్రులు కూడా నిధులపై నీళ్లు నములుతున్నారు. ప్రభుత్వంలో ఉన్నందున గట్టిగా మాట్లాడలేని పరిస్థితి వచ్చింది. ఇక రిలయన్స్ సంస్థతో కుదిరిన ఒప్పందంలో భాగంగా కనిగిరి వద్ద బయో ఇంధనం పరిశ్రమకు అవకాశం లభించింది. తాజాగా ఇదొక మంచి పరిణామంగా చెప్పొచ్చు. ఇక సభలో సాధారణ చర్చల్లో సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలో కీలకమైన సమస్యలపై గతంలో మాదిరిగా చర్చల్లేవు. మండలిలో మాత్రం సోషల్‌మీడియా వ్యవహారంపై సాగిన చర్చల్లో వైసిపి సభ్యులపై పాలక పక్ష సభ్యులు ఎదురుదాడి చేశారు. అక్కడా ప్రతిపక్షం నుంచి జనం సమ స్యలపై గళం లేదు. సోషల్‌మీడియాలో తమ పార్టీ కార్యకర్తలపై కేసుల వ్యవహారాన్ని చర్చలోకి తెచ్చారు. అక్కడా వృథాగానే మారింది. ఇంకా అనేక రంగాల్లో పెండింగు బిల్లులున్నాయి. వీటి కోసం ఎదురుచూస్తున్నారు. నిధులు లేనిదే ఏ పనులూ సాగవు. ఆర్థిక సంక్షోభం కొనసాగుతోంది. కొత్తగా పనులు చేపట్టడం గగనంగా మారింది. ఏదేమైనప్పటికీ జిల్లాలో సమస్యలపై పాలకపక్షం స్పందించి కనీసం ఆయా రంగాల్లో అవసరాలు గుర్తించి కనీసం నిధులైనా తెచ్చే యోచన చేయాలి.

సిపిఎం ప్రజాపోరు చేపట్టింది. విద్యుత్ బిల్లులు, భారాలు, కేంద్రం విధానాలపై ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు. మార్కాపురం, ఒంగోలులో ప్రజాపోరుతో సభలు నిర్వహించారు. పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు జిల్లాలో జరిగిన సభలకు హాజరయ్యారు. పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు వెలిగొండ ప్రాజెక్టును సందర్శించారు. రెండు సొరంగాలను పరిశీలించారు. ఇప్పటికి నాలుగు సార్లు తాను ఈ ప్రాజెక్టును సందర్శించినట్లు చెప్పారు. 28 ఏళ్ల గడిచినా ప్రాజెక్టు పూర్తికాలేదని, బడ్జెట్‌లో కేటాయించిన నిధులు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. నిర్వాసితుల సదస్సులోనూ పాల్గొని ప్రసంగించారు. ప్యాకేజీలు, పునరావాసం కోసం నిర్వాసితులు చేపట్టే ఆందోళనలకు సిపిఎం అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే తరహా విధానాలతో పాలన సాగిస్తే ఆందోళనలు తప్పవని సిపిఎం నేతలు హెచ్చరించారు. విద్యుత్ భారాలపై ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

పాలన నిస్తేజంగా మారింది. పాలనలో వేగం లేదు. నిన్నటివరకు ఇప్పుడే కదా? అధికారంలోకి వచ్చిందనే మాటలతో కాలం గడిపారు. సూపర్‌సిక్స్‌లో ఒకే ఒక్క హామీని మాత్రమే ఆచరణలో పెట్టారు. గ్యాస్ సిలిండర్ పథకం దీపావళి నుంచి అమలులో ఉంది. మిగతా వాటి కోసం ఎదురుచూస్తున్నారు. ఫీజు రీయింబర్సుమెంటు ఇంత వరకూ రాలేదు. ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి పెరిగింది. కాలేజీల్లో ఇక్కట్లు తప్పడం లేదు. ఖాతాల్లో పడేవన్నీ ఆగిపోయాయి. ఇదొక చర్చగా మారింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఖాతాల్లో పడే డబ్బులు అడ్రసు లేకుండా పోయాయి. క్షేత్రస్థాయిలో ఏం జరిగిందనేది చూస్తే చిన్నచిన్న ఉద్యోగులను పీకేశారు. కొత్త మద్యం పాలసీ తెచ్చి ఊరూవాడా మద్యం పోస్తున్నారు. అప్పుడే మహిళలు ఆందోళనలూ చేపడుతున్నారు. బెల్టు దుకాణాలు బార్లా తెరిచారు. డిపార్టుమెంటు సాయంతో మద్యం జోరుగా అమ్ముతున్నారు. ప్రతి దుకాణం బార్‌గా మారిపోయింది. పాలకపక్ష నేతలకు ఆదాయం తెచ్చేలా ఈ విధానం మారిపోయింది. ప్రజాప్రతినిధులకూ వాటాలు ఇవ్వాల్సిన పరిస్థితి. మద్యం వ్యాపారం మాఫియాగా మారింది.